జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 17 డిసెంబర్ 2025 పేజీలు : 14





2 లో..

ఎన్నికల పోలింగ్ కేంద్రాల పరిశీలన

## యాదగిరి క్షేత్రంలో స్వాతి నక్షత్రం పురస్కరించుకొని గిరి ప్రదక్షిణ...

యాదగిరిగుట్ట, డిసెంబర్ 16( ప్రజా జ్యోతి): యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి జన్మనక్షత్రం స్వాతి పురస్కరించుకొని బుధవారం యాదగిరిగుట్టలో గిరి ప్రదక్షణ మహోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్ర మానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. కొండ కింద ఉన్న వైకుంఠ ద్వారం నుంచి ఈ గిరి ప్రదక్షిణ ప్రారంభమైంది. అనంతరం లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి, మొక్కలు చెల్లించు కున్నారు.



### మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పట్ల

# నిర్లక్ష్యంగా ఉండొద్దు

**ఎన్నికలలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్గొండ డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

గ్రామపంచాయతీ చివరి విడత ఎన్నికలను ఆషామాషీ గా తీసుకోవద్దని, ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. మంగళవారం ఆమె మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న దేవరకొండ డివిజన్ పరిధిలోని గ్రామపంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ దేవరకొండ ఆర్డిఓ, డిపిఓ,జెడ్ పి సీఈఓ లతో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించే విషయమై టేలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కొంత మంది ఆర్ ఓ ల నిర్లక్ష్యం కారణంగా మొదటి, రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో అక్కడక్కడ ఇబ్బందులు తలెత్తాయని ఈ విడత అలాంటి సమస్యలు రాకుండా...మిగతా 2లో

## స్వామివారికి ప్రత్యేకించి అగ్గిపెట్టెలో ఇమిడి రెండు గ్రాముల బంగారు చీరలు బహుకరణ...

యాదగిరిగుట్ట డిసెంబర్ 16(ప్రజా జ్యోతి)

:శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట మంగళవారం శ్రీ స్వామివారికి సిరిసిల్ల కు చెందిన చేనేత కళాకారుడు నల్ల విజయ్ శ్రీ స్వామివారికి ప్రత్యేకించి అగ్గిపెట్టెలో ఇమిడి రెండు గ్రాముల బంగారు చీరను ఆలయ ప్రధాన అర్చకులు మరియు ఆలయ ఏఈఓ కి అందజేయడమైనది. దీని పొడవు 5:30 మీటర్లు వెడల్పు 48 ఇంచు



### ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి అధికారి

# పోలింగ్ ప్రక్రియను సమర్థ వంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



ఆలేరు డిసెంబర్ 16 ప్రజా జ్యోతి

ప్రతి ఓటరు రెండు ఓట్లు బ్యాలెట్ బాక్స్లో వేస్తున్నారా లేదా అని తప్పకుండా పరిశీలించాలని ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి ..మిగతా 2లో

## మూడో విడత పోలింగ్ కు సర్వం సిద్ధం

2

-ఏడు మండలాలు,
-124 గ్రామ పంచాయతీలు,
-1,318 వార్డులకు ఎన్నికలు



# మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దు

ఎన్నికలలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాల ఏర్పాటు, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటనలో ఆర్ ఓ లు ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం చేయవద్దన్నారు. పోలింగ్, కౌంటింగ్ నిర్వహణలో లోపాలు కనిపిస్తే సంబంధిత ఆర్ ఓ, ఎంపీడీవోలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపీడీవోలు మరోసారి వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రం లే అవుట్ ను పరిశీలించుకోవాలన్నారు. ఓటింగ్ జరిగే సమయంలో పోలింగ్ బూతులో ముగ్గురికి మించి ఉండరాదని, మహిళలు, పురుషులకు వేరువేరుగా క్యూ లైన్లు ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ కిటికీలకు దగ్గరగా ఏర్పాటు చేయవద్దని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ముగిసిన పిదప మధ్యాహ్నం 2 గంటలకు తప్పనిసరిగా ఓట్ల లెక్కింపును ప్రారంభించాలని చెప్పారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో 85% వెబ్ క్యాసింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, తక్కిన వాటిలో వీడియోగ్రఫీ చేయించాలని ఆదేశించారు. కౌంటింగ్ సందర్భంగా ఎక్కడ సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా రీ కౌంటింగ్ అవసరమైతే జాగ్రత్తగా నిర్వహించాలని, రిటర్నింగ్ అధికారులు స్టాచుటరీ, నాన్ స్టాట్యూటరీ మెటీరియల్ ను భద్రంగా తమ దగ్గరే ఉంచుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో మెటీరియల్ బయటికి రాకూడదన్నారు. రీకౌంటింగ్ నిర్వహించే బాధ్యత పూర్తిగా ఆర్ ఓ నిర్ణయం పైన ఆధారపడి ఉంటుందని అన్నారు. కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత ఫలితాల ప్రకటనలో అనవసరంగా జాప్యం చేయవద్దని చెప్పారు. స్టాచ్యుటరీ, నాన్ స్టాచ్యుటరీ మెటీరియల్ పూర్తిగా వారి కస్టడీలో ఉంచుకోవడం ఆరో బాధ్యత అని తెలిపారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల కౌంటింగ్ సవ్యంగా నిర్వహించేందుకు జిల్లాలోని ఇతర ఆర్డీవోలతోపాటు, స్పెషల్ అధికారులు, జిల్లా అధికారులను సైతం ఆయా మండలాలకు నియమించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మూడవ విడత ఎన్నికల నిర్వహణపై పలు సూచనలు చేశారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావ్ మాట్లాడారు.

# ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి అధికారి పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

(మొదటి పేజీ తరువాయి)



జిల్లా మోట కొండూరు మండలంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు భాగంగా పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది అందరూ పోలింగ్ సామాగ్రి అయిన బ్యాలెట్ బాక్సులు ఓపెన్ అవుతున్నాయా లేదా అని చెక్ చేసుకోవాలన్నారు. అన్నీ ఒక్కడికి రెండుసార్లు చెక్ చేసుకోవాలన్నారు ఓటర్ లిస్టు ఇక్కడే క్షుణ్ణంగా పరిశీలించి తీసుకెళ్లాలి అని తెలిపారు. పోలీస్ కేంద్రానికి వెళ్లగానే అన్ని సిద్ధంగా చూసుకోవాలన్నారు. పోలిక కేంద్రం బయట గుర్తులతో పోలి ఉండే ఫారం 9 అతికించాలి. ఓటర్లు అందరూ రెండు బ్యాలెట్ పేపర్లు బ్యాలెట్ బాక్స్ లో వేస్తున్నారా లేదా క్షుణ్ణంగా పరిశీలించాలి. పోలింగ్ పూర్తయిన పోలింగ్ సామాగ్రి విధిగా రిసెప్షన్ సెంటర్లో అందజేయాలన్నారు. ఇలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తేవాలి అని సూచించారు. పోలింగ్ సామాగ్రిని సర్దుకొని బస్సు ఎక్కిన సిబ్బంది దగ్గరికి వెళ్లి పరిశీలించారు. భోజనం చేస్తున్న పీవోలు ఓపీఓల వద్దకు వెళ్లి భోజనం చేశాక మరోసారి పోలింగ్ సామాగ్రిని సరిచూసుకోవాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది కూడా పోలింగ్ కేంద్రంలోకి ఓటర్లు ఫోన్లు తీసుకురాకుండా చూసుకోవాలి పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు గుంపులుగా ఉండకుండా చూసుకోవాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. కౌటింగ్ ప్రక్రియ మొత్తం వీడియో రికార్డింగ్లో చేయాలని బ్యాలెట్ పేపర్లు కౌంటింగ్ సిబ్బంది తప్ప ఎవరు ముట్టుకోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మూడో విడత పోలింగ్ కు సర్వం సిద్ధం

-ఏడు మండలాలు,

-124 గ్రామ పంచాయతీలు,

-1,318 వార్డులకు ఎన్నికలు

హుజూర్ నగర్ డిసెంబర్ 16 ( ప్రజా జ్యోతి)

హుజూర్‌నగర్ డివిజన్‌లో మూడో విడత పంచాయతీ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 17వ తేదీ ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల లోపు కౌంటింగ్ పూర్తి చేయనున్నారు. డివిజన్‌లో హుజూర్‌నగర్, మఠంపల్లి, మేళ్లచెర్వు, గరిడేపల్లి, నేరేడుచర్ల, చింతలపాలెం, పాలకవీడు మండలాలు ఉన్నాయి. ఈ ఏడు మండలాల్లోని 124 గ్రామ పంచాయతీలకు 1,318 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే 22 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 124 పంచాయతీల్లో ఎన్నికలు జరుగనున్నాయి. మంగళవారం హుజూర్‌నగర్‌లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి ఎన్నికల సామగ్రిని పోలీసుల భారీ బందోబస్తు మధ్య మండలంలోని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. డివిజన్‌లో 601 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. హుజూర్‌నగర్ మండలంలోని 11 గ్రామ పంచాయతీలకు సంబంధించి అంజలిపురం సర్పంచ్ ఏకగ్రీవమైంది. మిగిలిన 10 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఆయా గ్రామాలకు సంబంధించి 102 పోలింగ్ కేంద్రాలు, 102 వార్డులకు ఎన్నికలు నిర్వహించను న్నారు. మండలంలో 262 మంది పీఓలు, ఏపీఓలను నియమించారు. కాగా గ్రామాల వారీగా ఎన్నికలను తాసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు పర్యవేక్షణ చేయనున్నారు. మండల వ్యాప్తంగా మహిళా ఓటర్లు 10,744మంది, పురుష ఓటర్లు 10,287 మంది ఉన్నారు. మండలంలో 8 సమస్యాత్మక గ్రామాలను గుర్తించారు. మండలంలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో పోలింగ్ నిర్వహించి అక్కడే కౌంటింగ్ కూడా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

# ఎన్నికల పోలింగ్ కేంద్రాల పరిశీలన

గుండాలలో డీసీపీ ఆకాంక్ష యాదవ్ పర్యటన

గుండాల, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):

గుండాల మండలంలో మూడవ విడత గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ ఏర్పాట్లను యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ ఆకాంక్ష యాదవ్ పరిశీలించారు.ఈ సందర్భంగా గుండాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని అదనపు డీసీపీ లక్ష్మీనారాయణతో కలిసి సందర్శించారు.ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకో కుండా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండి నిరంతరం పర్య వేక్షించాలని ఆదేశించారు.అనంతరం గుండాలలో ఎన్నికలు జరిగే ప్రభుత్వ పాఠశాల ప్రాంగణాన్ని బాంబు స్క్వాడ్ బృందం పూర్తి స్థాయిలో తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్ నాయు డు, ఎస్సై తేజంరెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సంస్థాన్ నారాయణపురం మండలంలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

## 26 గ్రామపంచాయతీలకు 230 పోలింగ్ బూతులు ఏర్పాటు





సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 16, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు బుధవారం నాడు జరగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కానుండగా ఒంటిగంట వరకు పోలింగ్ జరగనున్నది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరగనున్నట్లుగా ఎంపీడీవో ప్రమోద్ కుమార్ తెలిపారు. మండలంలో మొత్తం 31 గ్రామపంచాయతీలు ఉండగా ఐదు గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మిగిలిన 26 గ్రామపంచాయతీలకు జరగనున్న ఎన్నికలకు 230 పోలింగ్ బూతుల ను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. మంగళవారం ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ సామాగ్రి, డబ్బాలను వారికి కేటాయించిన బూతులకు ప్రత్యేక బస్సుల ద్వారా భారీ బందోబస్తు మధ్య తరలి వెళ్లారు.



# పోచంపల్లిలో కుష్టు వ్యాధి సర్వేకు శిక్షణ



**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు కుష్టు వ్యాధి గ్రస్తుల గుర్తింపు ఉద్యమం (ఎల్.డి. సి)పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. వంశీకృష్ణ మాట్లాడుతూ, డిసెంబర్ 18 నుండి 31 వరకు 14 రోజుల పాటు ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. కుష్టు వ్యాధి లక్షణాలు, గుర్తింపు విధానాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధి వంశపారంపర్యం కాదని, ఏ దశలో గుర్తించినా పూర్తిగా నయమవుతుందని తెలిపారు. చర్మంపై స్పర్శ లేని ఎర్రటి లేదా గోధుమ రంగు మచ్చలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. శ్రీవాణి, సూపర్వైజర్లు, మండల రెప్రసినోడల్ ఆఫీసర్ ఎం.ఏ. బేగ్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్బంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్





**తుంగతుర్తి, డిసెంబర్ 16,(ప్రజా జ్యోతి):**

తన పుట్టినరోజు సందర్బంగా మొక్కను నాటడం చాలా ఆనందంగా ఉందనీ తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు.మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమ కెరటం తెలంగాణ రాష్ట్ర తుంగతుర్తి నియోజకవర్గ తొలి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు హైదరాబాదులోని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా తన కుమారులతో కలిసి మొక్కలు నాటి కిషోర్ కుమార్ మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో రెండు సంవత్సరాలు అయినా రెండు మొక్కలు నాటని పరిస్థితి ఆ నాయకులది హరితహారం అన్నారు. పేరుతో తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతరం తెలంగాణ లో గ్రీనరి పెరిగే దిశగా నిరంతరం కృషి చేసి రాష్టం లో గ్రీనరి శాతం పెంచి హరిత తెలంగాణ గా తీర్చి దిద్దారన్నారు. అయన అడుగుజాడల్లో మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పేరుతో ప్రతీ ఒక్కరిని మమేకం చేసి కొట్లాది మొక్కలు నాటి తన వంతు పాత్రను పోషించడం గొప్ప విషయం అన్నారు. ప్రతీ ఒక్కరికి మొక్కలు నాటవలసిన భాద్యత ఉండాలి అన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టిన సంతోష్ కుమార్ కు కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్, కడారి స్వామి, వల్లమల్ల కృష్ణ, తొట్ల స్వామి యాదవ్ కురువ విజయ్ బండారి వీరబాబు మంద సురేష్,జంగ%శీ% అవినాష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాక్ ముక్క చేతిలోనుండి గ్రామ పాలన చేతికి!

## బడిలో పంతులమ్మ గా గ్రామ బాటలో సర్పంచ్ గా ప్రజాసేవ

## తూర్పు గూడెం గ్రామ సర్పంచ్ దాసరి ఎల్లమ్మ శ్రీను ప్రస్థానం

**తుంగతుర్తి, డిసెంబర్ 16,(ప్రజా జ్యోతి):**

నాడు గ్రామ బడిలో చిన్నారులకు అక్షరాలు నేర్పిన బడి పంతులమ్మ, నేడు తన గ్రామానికి సర్పంచిగా ఎన్నికై ప్రజాసేవకు అడుగుపెట్టారు. మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామానికి చెందిన దాసరి ఎల్లమ్మ శ్రీను సాధారణ క్రాఫ్ట్ ఉపాధ్యాయురాలిగా ప్రారంభమైన ఆమె ప్రయాణం గ్రామ ప్రజల విశ్వాసంతో పాలన దాకా చేరడం విశేషం. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల్లో తూర్పు గూడెం గ్రామ సర్పంచిగా ఏకీగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...విద్యతో పాటు గ్రామాభివృద్ధే తన ప్రధాన ధ్యేయమని ఆమె స్పష్టం చేశారు. పాఠశాలల అభివృద్ధి, మౌలిక వసతులు, శుభ్రత, తాగునీరు వంటి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. తనను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు మందుల సామెల్ సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.బడి నుంచి బాట దాకా ఆమె చేసిన ఈ ప్రయాణం మహిళలకు ప్రేరణగా నిలుస్తోందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.



# ఆదర్శప్రాయుడు చిట్టబత్తిని సుబ్బరామయ్య

## సుబ్బరామయ్య సేవలు చిరస్మరణీయం

## సర్పంచ్ గా కోదాడ అభివృద్ధికి విశేష కృషి

**కోదాడ టౌన్, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణ అభివృద్ధికి మాజీ సర్పంచ్ చిట్టబత్తిని సుబ్బరామయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. మంగళవారం సుబ్బరామయ్య 16 వ వర్ధంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని రంగా థియేటర్



చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి అన్ని పార్టీల నాయకులు వారి కుటుంబ సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్పంచ్ గా సుబ్బరామయ్య పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని ఆయన సేవలను కొనియాడారు. నేటి తరం నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పారా సీతయ్య, ఎర్నేని బాబు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, కుమారులు వరప్రసాద్, నరసింహారావు నాయకులు కందుల కోటేశ్వరరావు, పాలూరి సత్యనారాయణ, పిడతల శ్రీను, ఉప్పగండ్ల శ్రీను, హబీబ్, సూర్యనారాయణ, వీరభద్రం, కొండల్ రెడ్డి, రాయపూడి వెంకటనారాయణ, బాగ్దాద్, కంబాల రంగా, పుల్లయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలగిరి సర్పంచ్ గా బోడ సత్యనారాయణ

నార్కట్ పల్లి, డిసెంబర్ 16( ప్రజా జ్యోతి ): నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ సర్పంచ్ గా బోడ సత్యనారాయణ బి ఆర్ ఎస్ పార్టీ సమీప అభ్యర్థి మైనంపాటి విజయ భాస్కర్ రెడ్డి పై 36 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2



# ఎన్నికల ముందు ఆలేరు ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

## సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

### ఎంఏ ఇక్బాల్ సిపిఎం జిల్లా నాయకులు, దూపటి వెంకటేష్ సిపిఎం మండల కార్యదర్శి



ఆలేరు డిసెంబర్ 16 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ఆలేరులో మెయిన్ రోడ్డుపై సంతకాల సేకరణ నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఎ ఇక్బాల్ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ లు మాట్లాడుతూ ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి ఈ ప్రాంత ప్రజల అవసరాలు తీర్చే స్థాయిలో లేదని ఈ ఆసుపత్రికి దగ్గరలో ఉన్నటువంటి ఇతర మండలాలు, జిల్లాల నుండి అనేక మంది రోగులు ఈ ఆసుపత్రికి వైద్య సేవల కోసం వస్తున్నారని అదేవిధంగా జాతీయ రహదారి దగ్గరలో ఉండడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వైద్య సేవల కోసం ఆసుపత్రికి వచ్చినప్పటికీ వారికి వైద్య సేవలు అందించే స్థాయిలో ఈ ప్రభుత్వ ఆసుపత్రి లేదని ప్రాథమిక చికిత్స చేసి జిల్లా కేంద్రానికి లేదా హైదరాబాద్ కు పంపవలసిన పరిస్థితులు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు గుండె సంబంధిత రోగులు అదేవిధంగా పెరాల్సిస్ వంటి విపత్కర పరిస్థితిలో గంటలోపు రోగికి అందవలసిన గోల్డెన్ అవర్ ను ఈ ప్రాంత ప్రజలు అందుకోలేక అనేకమంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని వారు అన్నారు గత శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవలసిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే గారిపై ఉందని వారు ప్రభుత్వ విప్ గ ఉన్నందున ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే ఆలేరులో వంద పడకల ప్రభుత్వాసుపత్రి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సూదగాని సత్య రాజయ్య, మొరిగాడి రమేష్, నల్ల మాస తులసయ్య ,వడ్డేమాన్ బాలరాజు, జూకంటి పోలు, గనగాని మల్లేశం, తాళ్లపల్లి గణేష్ ,కాసుల నరేష్ ,సంగీ రాజు ,యాసారపు ప్రసాద్, దండు నాగరాజు ,బర్ల సిద్దులు, ఎండి అమీర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

## మొదటి విడత ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ అభ్యర్థులకు ఘన సన్మానం

### బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి

నాంపల్లి,డిసెంబర్,16(ప్రజా జ్యోతి):మండలంలోని మహ్మదాపురం గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన బొమ్ము సంతోష–చంద్రశేఖర్ దంపతులను, వార్డు సభ్యులు, చిట్టంపహాడ్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన కొర్రె దేవేంద్ర– సైదులు వార్డు సభ్యులు, మల్లపురాజుపల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన శ్రీమతి మట్టిపల్లి మణిమాల శ్రీశైలం గార్లను మరియు వార్డు సభ్యులను,తిరుమలగిరి గ్రామంలో సర్పంచ్ గెలుపులో క్రియాశీలకంగా పనిచేసిన వారిని వారి గ్రామాల్లో బీజేపీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి అభినందించి, సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందడం కోసం కావాల్సిన నిధులను అందిస్తున్న విషయాన్ని గుర్తించుకోవాలని తెలిపారు. మన గ్రామాలాభివృద్ధికై మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధులని గుర్తు చేశారు.రైతు వేదిక నిర్మాణానికి,పల్లె ప్రకృతి వనానికి, స్మశాన వాటికకు, నర్సరీలకు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు,ఇంటింటికీ మరుగుదొడ్ల నిర్మాణాలు, పేదలు కట్టుకునే ఇంటికి ఆర్థిక సాయం,రైతులకు ఒక్కో ఎకరా ఎరువుల సబ్సిడీ కింద, ఉచిత బియ్యం, ఉచిత గ్యాస్ కనెక్షన్, ప్రతి సిలిండర్ పై సబ్సిడీలు ఇవి కాకుండా ప్రతీ గ్రామపంచాయతీలో వెలిగే వీధి దీపాలు,హైమాస్ట్ లైట్లు,ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల పని, ప్రతి ఊర్లో ప్రధానమంత్రి సడక్ యోజన, సీఆర్ఐఎఫ్ ద్వారా రోడ్ల, రూపాయి ఖర్చు లేకుండా బ్యాంక్ ఖాతా తెరిపించడం, సంక్షేమ పథకాల నగదును నేరుగా జమ చేయడం, గ్రామ పంచాయతీ భవనాలకు నిధులు, అంగన్వాడీలకు సైతం నిధులు ఇస్తున్నది మోదీ ప్రభుత్వమే అని గుర్తు చేశారు.ఇంకోపక్క పదేళ్ల పాటు గ్రామ పంచాయతీలకు రూపాయి ఇవ్వకుండా, సర్పంచులను గోస పెట్టి, చివరకు చావులకు కారణమైన బీఆర్ఎస్ ను నమ్మడం అంటే మరోసారి మోసపోవడమే అవుతుంది. కాబట్టి గ్రామాల అభివృద్ధి బిజెపితో తప్ప కాంగ్రెస్, బీఆర్ఎస్ వల్ల కాదన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా, జిల్లా ఉపాధ్యక్షులు పకీర్ మోహన్ రెడ్డి, నల్గొండ పట్టణ టూ టౌన్ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం, జిల్లా నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి ,మండల బీజేపీ నాయకులు శ్రీకాంత్,సతీష్ , గిరి మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో సత్తా చాటిన జయ విద్యార్థులు



కోదాడ టౌన్,డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):

సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ లో కోదాడ జయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు అని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఐఐటి ఫౌండేషన్‌కు కొలమానంగా పరిగణించబడుతున్న డా ఎ ఎస్ రావు అవార్డు కౌన్సిల్ నిర్వహించిన 35వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో కోదాడకు చెందిన జయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రదర్శన చూపుతూ మొత్తం 10 ర్యాంకులు సాధించారు.ఈ పరీక్షలో 9వ తరగతి నుంచి టి వర్షిణి, ఎ లిఖిత ప్రియ, ఎం తూర్విక, ఎస్‌కె మిన్హాజ్, టి నేహా, ఎస్‌కె అష్రఫ్ అర్హత సాధించగా, 10వ తరగతి నుంచి ఎస్‌కె అబ్దుల్ ముసావ్విర్, ఎస్ సోమసాకేత్, జి లలితాదిత్య, పి వికాస్ ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారిని ఈ స్థాయికి తీసుకొచ్చిన అధ్యాపక బృందాన్ని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్‌తో పాటు డైరెక్టర్లు జె పద్మ, బి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు. జయ ఒలంపియాడ్ స్కూల్‌లో అమలు చేస్తున్న అత్యుత్తమ శిక్షణా విధానాల ద్వారానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో కూడా ప్రవేశాలు సాధించే స్థాయికి చేరుకునేలా విద్యా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. తమపై నమ్మకం ఉంచి అన్ని విధాల సహకరిస్తున్న తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మూడవ విడత పోలింగ్‌కు అన్ని ఏర్పాటు. ప్రత్యేక అధికారి సురేష్

గుండాల, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):

రేపు జరగనున్న మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్‌కు గుండాల మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎన్నికల ప్రత్యేక అధికారి సురేష్ తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పోలింగ్ సిబ్బందిని ఇప్పటికే కేటాయించామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఓటర్ జాబితాలు, ఎన్నికల సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు పంపిణీ చేసినట్లు చెప్పారు.భద్రతా పరంగా కూడా పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని తగిన ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని,ఎన్నికల ప్రక్రియకు సహకరించాలని సూచించారు.పోలింగ్ రోజున సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఎన్నికల ప్రత్యేక అధికారి సురేష్ తెలిపారు.



# సర్పంచ్, ఉప సర్పంచ్ కు సన్మానం

**ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఐలయ్య**



**ఆలేరు డిసెంబర్ 16 ప్రజా జ్యోతి**

స్థానిక ఎన్నికలలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జనగాం సుధారాణి సర్పంచిగా గెలుపొందడంతో ఉప సర్పంచ్ గా గాజుల దశరథ ఎన్నిక కావడంతో మంగళవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా నాయకులు పారునంది భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షురాలు దీప, జియో లాక్, మస్తాన్, అంజయ్య ,మల్లేష్, వెంకటేష్, యాదగిరి పాల్గొన్నారు.

# పట్టపగలే దొంగతనం

**5 తులాల బంగారం 3.72 లక్షలు మాయం**

**ఆలేరు డిసెంబర్ 16 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం



ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఏకు చంద్రారెడ్డి ఇంట్లో మంగళవారం పట్ట పగలే దొంగతనం జరిగింది. ఎస్సై అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చంద్రారెడ్డి ఇంట్లో ఎవరూ లేకపోవడంతో మధ్యాహ్నం సమయంలో తాళం విరగొట్టి సిసి కెమెరాలు డామేజ్ చేసి 5 తులాల బంగారం,3.72 లక్షలు ఎత్తుకెళ్లారు. వెంటనే స్థానికులు సమాచారం ఇవ్వడంతో క్లూస్ టీం సహాయం తీసుకొని నిందితులను పట్టుకునే పనిలో ఉన్నామన్నారు.

**గ్రామపంచాయతీ ఎన్నికలకు సర్వ సిద్ధం**

ఆలేరు డిసెంబర్ 16 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని 20 గ్రామపంచాయతీల్లో ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీఓ ఇందిర వెల్లడించారు. మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్హాల్లో సిబ్బందికి ఎన్నికల సామాగ్రిని మంగళవారం అందించి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో 600 మంది సిబ్బంది పాల్గొంటున్నారని, ఇప్పటికే పెద్దబావి, కొండాపూర్ సర్పంచ్ పదవులు, 170 వార్డులకు గాను 20 ఏకగ్రీవం అవగా 18 సర్పంచ్, 150 వార్డులకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 21103 ఓటర్లు తమ ఓటు హక్కును మండలంలో వినియోగించుకోనున్నారు.



# ఇబ్రాహీం పేట సర్పంచ్ కు ఎమ్మెల్యే సన్మానం

**హాలియా,డిసెంబర్16(ప్రజా జ్యోతి)**



రెండవ విడత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనుముల మండల పరిధిలోని ఇబ్రాహీం పేట గ్రామ సర్పంచ్ గా ఎడవల్లి వంశీ కృష్ణారెడ్డి తన సమీప అభ్యర్థి ఎడవల్లి మహేందర్ రెడ్డి పై 94 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించారు.మంగళవారం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిని తన తండ్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి తో కలిసి సాగర్ లోని నివాసంలో మర్యాద కలిసారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఎడవల్లి వంశి కృష్ణారెడ్డి ని అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి నిదర్శనమన్నారు.ప్రభుత్వంతోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. చిన్న వయసులోనే మంచి పదవి పొందారని మంచి నడవడికతో ఉంటూ ప్రజలకు సేవ చేయాలని సూచించారు.

# గుంజలూరు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**





సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):గుంజలూరు గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలో చివ్వెంల మండలం గుంజలూరు గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన బొల్లికొండ సైదయ్య,ఉప సర్పంచ్ దొనకొండ పావని మహేష్,వార్డు సభ్యులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి,ఆశీర్వదించి గెలిపించిన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి,సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

# కిడ్నీ మార్పిడికై చేయూతనిచ్చిన సరస్వతి విద్యామందిర్

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)**



మండలంకు చెందిన జోగు పాండు కుమారుడు జోగు కళ్యాణ్కు రెండు కిడ్నీలు ఫెయిల్ కావడంతో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స అవసరమైంది. ఈ శస్త్రచికిత్సకు సుమారు 15 లక్షల రూపాయల ఖర్చు అవుతుండటంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయాన్ని తెలుసుకున్న సరస్వతి విద్యామందిర్ పాఠశాల యాజమాన్యం మానవతా దృక్పథంతో స్పందించి కిడ్నీ ట్రాన్స్ప్లాంటేషన్కు సహాయంగా రూ.25,000 ఆర్థిక సహాయం అందించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సత్యనారాయణ, హెడ్మాస్టర్ భాస్కర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్ బాబు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ప్రభుత్వ జనరల్ ఆఫీస్ హాస్పిటల్ లో రోగులకు,వారి సహాయకులకు అల్పాహారం అందించారు.ఆయా కార్యక్రమాలను ప్రారంభించి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ సేవలను కొనియాడి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్లు కల్లెట్లపల్లి శోభన్ బాబు,ముదిరెడ్డి అనిల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ తాహెర్ పాషా,నాయకులు అమరవాది శ్రవణ్,రామచంద్రారెడ్డి,పవన్ తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ ఎన్నికలలో బాధ్యతగా ఓటు వినియోగించుకోవాలి

## -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



హుజూర్ నగర్, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):

ప్రతి ఒక్కరూ పంచాయతీ ఎన్నికలలో బాధ్యతగా ఓటు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. మంగళవారం హుజూర్ నగర్ మండలం వేపలసింగారంలో ఏర్పాటు చేసిన ఎకో ఫ్రెండ్లీ పోలింగ్ కేంద్రాలను, మేళ్లచెర్వు లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మూడో విడత పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సామాగ్రితో సిబ్బంది ఇప్పటికే పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం జరిగిందని, ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది, ప్రజలు సహకరించాలని కోరారు. పోలింగ్ సమయంలో ఎలాంటి తప్పులు దొరలకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, పటిష్ట బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. వేపల సింగారం గ్రామంలో 14 వార్డులలో 4,396 మంది ఓటర్లు అలాగే మేళచెరువు గ్రామంలో 16 వార్డులలో 10,657 మంది ఓటర్లు ఉన్నారని, ఓటు వేసేవారు ఓటు వేసేందుకు వచ్చిన వారికి అన్ని మౌలిక వసతులు కల్పించాలని, దివ్యాంగుల కొరకు వీల్ చైర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, ఎంపీడీవో సుమంత్ రెడ్డి, అస్గర్ అలీ, తహసిల్దార్లు కవిత, రాజేందర్ రెడ్డి, ఎంపీఓ లావణ్య, పంచాయత్ సెక్రెటరీలు ప్రవీణ్, ఫరీద్, ఆర్వో లు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మల్లమ్మది అసమాన త్యాగాల చరిత..



నూతనకల్. డిసెంబర్ 16 ప్రజా జ్యోతి:

నూతనకల్ ప్రాంతంలో తొట్లమల్సూరు మల్లమ్మ దంపతులది అసమాన త్యాగాల చరిత అని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో తొట్ల మల్లమ్మ ఇటీవల వయోభారంతో మరణించగా ఆమె కుమారుడు మండల సిపిఐ కార్యదర్శి తొట్ల ప్రభాకర్ ను పరామర్శించి మాట్లాడారు. ఈ ప్రాంతంలో నాడు తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని నేటి వరకు జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలలో తొట్ల మల్సూరు మల్లమ్మ దంపతులది ప్రధాన పాత్ర అని,నేడు వారి కుమారుడు అన్ని ప్రజా ఉద్యమాల్లో ముందు ఉండడం పట్ల ఆయన అభినందనలు తెలియజేశారు. ఇవాళ దేశంలో మతోన్మాద శక్తులు రాజ్యమేలుతూ వామపక్ష ఉద్యమాన్ని అంతమొందిస్తామని బీరాలు పలుకుతున్నారని అటు సూర్యుడు ఇటు పొడిచినా ఎర్రజెండాను కదిలించలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి,మండవ వెంకటేశ్వర్లు,మండల సిపిఐ కార్యదర్శి తొట్ల ప్రభాకర్,బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్,ప్రజా నాట్య మండలి జిల్లా నాయకులు గురుస్వామి ఉన్నారు.

# కొత్త సర్పంచ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరికలు

నూతనకల్. డిసెంబర్16 ప్రజా జ్యోతి:

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎనిమిదవ వార్డ్ నెంబర్ సూరారపు లక్ష్మయ్యతో పాటు లింగాల నగేష్, సూరారపు మహేష్, ఏనుగుతల నరేష్, ఏనుగుతల పవన్, ఏనుతల మహేష్ తదితర నాయకులు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు.. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కిషోర్.. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని అన్నారు.. గ్రామాలలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని మళ్లీ కోరుకుంటున్నారని, అందుకే అత్యధికంగా వార్డ్ సభ్యులు సర్పంచులు బీఆర్ఎస్ తరపున గెలుపొందారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగరాజు యాదవ్, అంజయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..



# బ్యాంకు సేవలు లేక ఖాతాదారుల ఆగ్రహం






భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)

గత రెండు రోజులుగా సాంకేతిక సమస్యల కారణంగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని కెనరా బ్యాంకులో సేవలు నిలిచిపోవడంతో ఖాతాదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బ్యాంకు లావాదేవీలు జరగకపోవడంతో ఖాతాదారులు బ్యాంకు ముందు నిరసనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బ్యాంకు మేనేజర్‌తో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ, శుక్రవారం నుంచి బ్యాంకులో పనిచేస్తున్న రూటర్ దెబ్బతినడంతో ఆన్‌లైన్ సేవలు నిలిచిపోయాయని తెలిపారు. అనంతరం శని, ఆదివారాలు సెలవులు కావడంతో సమస్య పరిష్కారం ఆలస్యమైందని పేర్కొన్నారు. సోమవారం ఇంజనీర్ వచ్చి సాంకేతిక లోపాన్ని సరిచేస్తున్నాడని, మంగళవారం మధ్యాహ్నం నాటికి బ్యాంకు సేవలు పూర్తిగా పునరుద్ధరించబడతాయని మేనేజర్ ఖాతాదారులకు హామీ ఇవ్వడంతో వారు శాంతించి నిరసన విరమించారు.

# ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం మధ్యాహ్నం ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.అమ్మవారికి తిరుమంజన సభను నిర్వహించిన అర్చక బృందం పట్టణంలోని వాణిజ్య భవన్ సెంటర్ కు అమ్మవారిని తీసుకువచ్చి,అక్కడి నుండి మేళతాళాలతో భజనలతో కీర్తనలతో అమ్మవారిని పల్లకి సేవగా ఆలయానికి చేర్చారు.అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవారిని ప్రతిష్ఠించి స్వామివారికి,అమ్మవారికి అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించారు.అమ్మవారు అందించిన తిరుప్పావై పాశుర పఠనం నిర్వహించారు.ఆండాళ్ గోష్ఠి సభ్యులు మంగళ హారతులు సమర్పించి తన్మయత్వం పొందారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమ వైభవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యులు భక్తులకు తెలియజేశారు.కార్యక్రమంలో అర్చకులు శ్రీహరి ఆచార్యులు,సంకర్షణ ఆచార్యులు,ఫణి కుమార్ ఆచార్యులు, నరసింహాచార్యులు, రామానుజాచార్యులు, కార్యనిర్వాహణ అధికారి వై.శ్రీనివాసరెడ్డి, బజ్జూరి కృష్ణయ్య,గజ్జల రవీందర్, మాధవరావు, మంజుల,అరుణ, కవిత,విజయ తదితరులు పాల్గొన్నారు.



# గుండాల మండలం పాచిల్ల గ్రామంలో గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

గుండాల, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మూడవ విడత పోలింగ్ నిర్వహించనున్న గుండాల మండలం పాచిల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హనుమంత








రావు మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, పరిశుభ్రత, పర్యావరణహిత చర్యలు అమలు చేయాలని సూచించారు.ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి, పచ్చదనం ప్రతిబింబించేలా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.పోలింగ్ రోజున శాంతియుత వాతావరణంలో,నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్ధారణ పరీక్షలకు సహకరించాలి. డాక్టర్ లిఖిత్

నూతనకల్. డిసెంబర్16. ప్రజా జ్యోతి:






కుష్టు వ్యాధి వ్యాప్తి, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలు అవగాహన కల్పించాలని స్థానిక వైద్యాధికారి డాక్టర్ లిఖిత్ అన్నారు..

కుష్టు నివారణ పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ నెల 18వ తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించే కుష్టు వ్యాధి కేసుల అనుమానిత నిర్ధారణ కార్యక్రమం గురించి ఆరోగ్య సిబ్బందికి, ఆశ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. డాక్టర్ లిఖిత్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటింటికీ ఆశ కార్యకర్తలు వెళ్ళి స్పర్శ లేని రాగి రంగు మచ్చలను గుర్తించాలని సూచించారు.. ఎవరైనా వ్యాధి బారిన పడితే సకాలంలో గుర్తించి వారికి యండీటీ చికిత్స ద్వారా వైద్యం అందించాలని తెలిపారు.. దాంతో కుష్టు వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. వ్యాధి లక్షణాలతో బాధపడుతున్న వారు నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలన్నారు. వ్యాధి ముదిరితే అంగవైకల్యం ఏర్పడుతుందని, ప్రజలు వారికి సహకరించాలని కోరారు. మెరుగైన వైద్యం తీసుకుంటే వ్యాధి తొందరగా నయం అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో చరణ్, సీహెచ్ఓ ఎంఎల్ హెచ్ పీ లు, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించండి

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 16, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గంలో పలువురు బిఆర్ఎస్, బిజెపి, కొందరు స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ప్రజలకు పిలుపునిచ్చారు. మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సంస్థాన్ నారాయణపురం మండలంలో లోని పలు




గ్రామాలలో బిఆర్ఎస్, బిజెపి, స్వతంత్ర అభ్యర్థులకు మద్దతును ప్రకటించారు. మండలంలోని డాకుతండాలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కరెంటూతు రమేష్ నాయక్ ను, జనగాం గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి బెల్లంకొండ నరసింహ గౌడ్ ను, అల్లం దేవి చెరువు గ్రామంలో బిఆర్ఎస్ బలపరిచిన బిజెపి అభ్యర్థి సుర్వి సౌజన్య రాజు గౌడ్, చిల్లాపురం లో రామ నరసయ్యను గెలిపించాలని కోరారు.

# ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఎన్నికలపై నమ్మకం ఉందని,ఆ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ఎన్నికల సిబ్బంది పారదర్శకంగా నిష్పక్షపాతంగా బాధ్యతతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.సూర్యాపేట జిల్లాలో నేడు నిర్వహించే మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మంగళవారం గరిడేపల్లి,నేరేడుచర్ల,పాలకవీడు,మఠంపల్లి,హుజూర్ నగర్ మండలాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు.హుజూర్ నగర్, మఠంపల్లి,మేళ్లచెరువు, చింతలపాలెం, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు మండలాల పరిధిలోని 146 గ్రామపంచాయతీ సర్పంచ్ లకు,1318 వార్డు సభ్యులకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవ్వగా 22 సర్పంచులు ,257 వార్డు సభ్యులు ఏకగ్రీవం అవ్వడంతో నేడు 124 గ్రామపంచాయతీలకు, 1061 వార్డు సభ్యుల స్థానాలకు 1176 పోలింగ్ స్టేషన్ లలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పోలింగ్ కేంద్రాలకు వెళ్లేటప్పుడు పోలింగ్ సామాగ్రి అంతా తీసుకున్నారో లేదో మరోసారి పరిశీలించుకోవాలని, కొన్ని చోట్ల సర్పంచులు ఏకగ్రీవమైన చోట వార్డులకు ఎన్నిక జరుగుతుందని, వార్డు సభ్యులు ఏకగ్రీవమైన చోట సర్పంచుకు ఎన్నిక ఉంటుందని అన్నారు.కాబట్టి బ్యాలెట్ పేపర్లు తీసుకునే విషయంలో ఆర్వో, ఎన్నికల సిబ్బంది చాలా జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తర్వాత అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శి,ఎంపీడీవోకి సమాచారం అందిస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.పోటీ చేసే అభ్యర్థుల పేర్లకు ఎదురుగా వారి యొక్క గుర్తులు జాగ్రత్తగా అతికించి, పోలింగ్ కేంద్రం ముందు ప్రదర్శించాలని సూచించారు.పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించడం జరుగుతుందని, ఒకవేళ మధ్యాహ్నం ఒంటి గంట కన్నా ముందే ఏదైనా ఒక పోలింగ్ కేంద్రంలో 100 శాతం పోలింగ్ నమోదైనప్పటికీ మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ బ్యాలెట్ బాక్స్ సీల్ చేయరాదని, ఫారంలు నింపరాదని, ఒకవేళ ముందే పూర్తి అయిందని, బ్యాలెట్ బాక్స్ సీల్ చేసి, ఫారంలు నింపితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత పోలింగ్ కేంద్ర ప్రాంగణంలో ఎవరైనా ఓటర్లు ఉంటే వారికి చివర నుండి వరుస క్రమంలో టోకెన్లు జారీ చేసి అందరు ఓటేసిన తర్వాతే పోలింగ్ ముగింపు చేయాలని అన్నారు.పోలింగ్ కేంద్రం,కౌంటింగ్ కేంద్రం వేరువేరు చోట్ల ఏర్పాటు చేస్తే బ్యాలెట్ బాక్స్ లను పోలీస్ భద్రతతో వాహనం ద్వారా తరలించాలని ఆదేశించారు.మధ్యాహ్నం 2 గంటల నుండి లెక్కింపు ప్రక్రియ నిర్వహించేటప్పుడు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని,అప్పటినుండి ఎన్నిక ఫలితాలు పూర్తయ్యేంతవరకు అలాగే ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి అయ్యేవరకు వీడియోగ్రఫీ చేయాలని అన్నారు.సందేహం ఉన్న ఓట్లపై నిర్ణయం వచ్చిన తర్వాతే లెక్కింపు ప్రక్రియ ప్రారంభించాలని,సర్పంచ్ ఓట్లు లెక్కింపు పూర్తయిన వెంటనే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేలా మొదటి నోటీస్ ఇవ్వాలని,అప్పుడు సాధ్యం కాకపోతే తదుపరి రెండవ నోటీస్ జారీ చేసి డిసెంబర్ 18న కోరం ఏర్పడితే,ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించాలని అన్నారు.రెండోసారి కూడా ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించుటకు సాధ్యం కాకపోతే డిసెంబర్ 18న మధ్యాహ్నం మూడవ నోటీస్ జారీ చేసి కోరం లేకుండానే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించుకోవచ్చని తెలిపారు.ఎక్కువ ఓట్లు ఉన్నచోట ఆర్వోలకి సహాయం చేయుట కొరకు ఏఆర్వోలను నియమించి ఎన్నికల కమిషన్ సూచనల మేరకు రెండు, మూడు టేబుల్స్ ఏర్పాటు చేసి ఓట్ల లెక్కింపు జరుగుతుందని పేర్కొన్నారు.ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత గానీ,రీకౌంటింగ్ చేసేటప్పుడు గానీ జిల్లా ఎన్నికల విభాగం అనుమతితో ఎన్నికల ఫలితాలు ప్రకటించాలని,రీకౌంటింగ్ చేయాలని సూచించారు.రీకౌంటింగ్ చేసేటప్పుడు రివేరిఫికేషన్ చేయరాదని కేవలం ఓట్లు మాత్రమే లెక్కించాలని సూచించారు.ఎన్నికలు నిర్వహించే గ్రామాలలో శాంతి భద్రతల విషయంలో,పోలింగ్ విషయంలో ఏమైనా గందరగోళ పరిస్థితి ఏర్పడినా, అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పై అధికారులు తెలియజేయాలని సూచించారు.ప్రతి ఒక్కరు ఓటు వేయటం బాధ్యతగా భావించి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని పోలింగ్ శాతాన్ని పెంచాలని కోరారు.పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల ఫలితాలు వెల్లడించిన తర్వాత ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు,బాణా సంచాలు కాల్చటం లాంటివి చేయకుండా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసే విధంగా అభ్యర్థులు,అధికారులు,ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు సరోజ,సోమ సుందర్ రెడ్డి,లక్ష్మి, జగదీశ్, సుమంత్, తహశీల్దారులు ప్రవంతి,సైదులు,కమలాకర్, మంగా,కవిత, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఎన్నికలపై నమ్మకం ఉంది

## ఎన్నికల సిబ్బంది పారదర్శకంగా,నిష్పక్షపాతంగా, బాధ్యతతో విధులు నిర్వహించాలి

## మధ్యాహ్నం 1:00 ముందు బ్యాలెట్ బాక్స్ సీల్ చేసిన సిబ్బంది పై క్రిమినల్ చర్యలు

## రీకౌంటింగ్ చేసేటప్పుడు రివేరిఫికేషన్ చేయకుండా కేవలం ఓట్లు మాత్రమే లెక్కించాలి

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**గరిడేపల్లి, డిసెంబర్ 16(ప్రజా జ్యోతి):**

ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఎన్నికల మీద నమ్మకముందని,ఆ నమ్మకాన్ని నిలబెట్టేందుకు ఎన్నికల సిబ్బంది పారదర్శకంగా, నిష్పక్షపాతంగా,బాధ్యతతో విధులు నిర్వహించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.జిల్లాలో డిసెంబర్ 17 న నిర్వహించే మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మంగళవారం గరిడేపల్లి, నేరేడుచర్ల,పాలకీడు,మఠంపల్లి, హుజూర్నగర్ మండలాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హుజూర్నగర్ డివిజన్ పరిధిలోని హుజూర్నగర్,మఠంపల్లి, మేళ్లచెరువు,చింతలపాలెం, గరిడేపల్లి,నేరేడుచర్ల,పాలకీడు మండలాల పరిధిలోని 146 గ్రామపంచాయతీ సర్పంచ్ లకు,1318 వార్డు సభ్యులకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవ్వగా 22 సర్పంచులు ,257 వార్డు సభ్యులు ఏకగ్రీవం అవ్వడంతో డిసెంబర్ 17 తేదీన 124 గ్రామపంచాయతీలకు,1061 వార్డు సభ్యులకు 1176 పోలింగ్ స్టేషన్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పోలింగ్ కేంద్రాలకు వెళ్లేటప్పుడు పోలింగ్ సామాగ్రి అంతా తీసుకున్నారో లేదో మరోసారి పరిశీలించుకోవాలని, కొన్నిచోట్ల సర్పంచులు ఏకగ్రీవమైన చోట వార్డులకు ఎన్నిక జరుగుతుందని, వార్డు సభ్యులు ఏకగ్రీవమైన చోట సర్పంచుకు ఎన్నిక ఉంటుంది కాబట్టి బ్యాలెట్ పేపర్లు తీసుకునే విషయంలో ఆర్వో అలాగే ఎన్నికల సిబ్బంది చాలా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. పోలీస్ కేంద్రాలకు చేరుకున్న తర్వాత అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శి,ఎంపీడీవోకి సమాచారం అందిస్తే వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు.పోటీ చేసే అభ్యర్థుల పేర్లకు ఎదురుగా వారి యొక్క గుర్తులు జాగ్రత్తగా అతికించి పోలింగ్ కేంద్రం ముందు ప్రదర్శించాలని సూచించారు. పోలింగ్ ఉదయం 7:00 గంటల నుండి ఈ మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని ఒకవేళ మధ్యాహ్నం 1:00 గంట కన్నా ముందే ఏదైనా ఒక పోలింగ్ కేంద్రంలో 100% పోలింగ్ నమోదైనప్పటికీ మధ్యాహ్నం 1:00 గంట వరకు పోలింగ్ బ్యాలెట్ బాక్స్ సీల్ చేయరాదని,ఫారంలు నింపరాదని,ఒకవేళ ముందే పూర్తి అయిందని బ్యాలెట్ బాక్స్ సీల్ చేసి,ఫారంలు నింపితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.పోలింగ్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రం వేరువేరు చోట్ల ఏర్పాటు చేస్తే బ్యాలెట్ బాక్స్ లను పోలీస్ భద్రతతో వాహనం ద్వారా తరలించాలని ఆదేశించారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి లెక్కింపు ప్రక్రియ నిర్వహించేటప్పుడు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని,అప్పటినుండి ఎన్నిక ఫలితాలు పూర్తయ్యేంతవరకు అలాగే ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి అయ్యేవరకు వీడియోగ్రఫీ చేయాలని అన్నారు. సందేహం ఉన్న ఓట్లపై నిర్ణయం వచ్చిన తర్వాతే లెక్కింపు ప్రక్రియ ప్రారంభించాలని సర్పంచ్ ఓట్లు లెక్కింపు పూర్తయిన వెంటనే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేలా మొదటి నోటీస్ ఇవ్వాలని, అప్పుడు సాధ్యం కాకపోతే తదుపరి రెండవ నోటీస్ జారీ చేసి డిసెంబర్ 18 న కోరం ఏర్పడితే ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించాలని అన్నారు.ఎక్కువ ఓట్లు ఉన్నచోట ఆర్వో లకి సహాయం చేయుట కొరకు ఏఆర్వోలను నియమించి ఎన్నికల కమిషన్ సూచనల మేరకు రెండు, మూడు టేబుల్స్ ఏర్పాటు చేసి ఓట్ల లెక్కింపు జరుగుతుందని,ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత గానీ, రీకౌటింగ్ చేసేటప్పుడు గానీ జిల్లా ఎన్నికల విభాగం అనుమతితో ఎన్నికల ఫలితాలు ప్రకటించాలని అలాగే రికౌంటింగ్ చేయాలని సూచించారు. రీకౌంటింగ్ చేసేటప్పుడు రివేరిఫికేషన్ చేయరాదని కేవలం ఓట్లు మాత్రమే లెక్కించాలని సూచించారు.ఎన్నికల నిర్వహించే గ్రామాలలో శాంతి భద్రత విషయంలో,పోలింగ్ విషయంలో ఏమైనా గందరగోళ పరిస్థితి ఏర్పడినా,అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పై అధికారులు తెలియజేయాలని సూచించారు.పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల ఫలితాలు వెల్లడించిన తర్వాత ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు,బాణా సంచాలు కాల్చటం లాంటివి చేయకుండా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసే విధంగా అభ్యర్థులు,అధికారులు, ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు,ఎంపీడీవోలు సరోజ,సోమ సుందర్ రెడ్డి,లక్ష్మి, జగదీశ్,సుమంత్ తహసిల్దారులు స్రవంతి,సైదులు,కమలాకర్, మంగ,కవిత,ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# 23 సర్పంచ్ స్థానాలను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు

## జడ్పి టిసీ,ఎంపిటిసి,ఎన్నికల్లో సత్తాచాటుతాం

## కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16(ప్రజాజ్యోతి):పెన్ పహాడ్ మండల పరిధిలోని 23 సర్పంచ్ స్థానాలను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూముల సురేష్ రావు అన్నారు.మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ విజయం దివంగత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి ఘనమైన నివాళి అర్పిస్తున్నామని తెలిపారు.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ ల సహకారంతో అత్యధిక మెజారిటీ సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకున్నామని



చెప్పారు.సన్న బియ్యం,200 యూనిట్లు ఉచిత విద్యుత్,రెండు లక్షల రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,రేషన్ కార్డులు కార్డు లు,ఇందిరమ్మ ఇళ్లు,పెన్షన్లు,పేదలకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు.త్వరలో జరిగే జడ్పి టిసీ,ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అన్నింటినీ నెరవేరుస్తుందని పేర్కొన్నారు.429 ఓట్లతో మెజార్టీ సాధించిన పెన్ పహాడ్ సర్పంచ్ ఒగ్గు రవి,309 ఓట్లతో మెజార్టీ సాధించిన జల్మలకుంట తండా సర్పంచిలను శాలువాతో సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో పెన్ పహాడ్ సర్పంచ్ ఒగ్గు రవి,జల్మల కుంట తండా సర్పంచ్ భూక్యా జామా నాయక్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వెల్ గ్రామాన్ని రోల్ మోడల్ చేస్తా..ఒక్క రూపాయి జీతమే తీసుకుంటా

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 16, (ప్రజాజ్యోతి) : సర్వేల్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నలపరాజు పద్మ స్వామి ప్రజలకు హామీ ఇచ్చారు. సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామ సర్పంచిగా తనకు ఒక అవకాశం ఇవ్వాలని బ్యాట్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. నెలకు ఒక్క రూపాయి వేతనమే తీసుకుంటూ మిగిలిన డబ్బులను గ్రామ గ్రంథాలయానికి కేటాయిస్తానని తెలిపారు. గ్రామంలో పేదల అంత్యక్రియలకు 5000 నగదు క్వింటాల్ బియ్యం అందజేస్తారని, ఆడపిల్ల పుడితే 2116 లు, క్వింటాల్ బియ్యం సహాయం చేస్తారని వివరించారు. గ్రామాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతానన్నారు. సొంతంగా ఎల్ఈడి ఆటోమేటిక్ వీధిలైట్లను ఏర్పాటు చేసి లైట్లు, గ్రామ బొడ్రాయి దేవత గుడి నిర్మాణం పండగను అంగరంగ వైభవంగా నిర్వహించిన సంగతి ప్రజలకు తెలుసునన్నారు. అందుకే నిత్యం ప్రజల మధ్య ఉండి సేవ చేసే తనకు ఒక అవకాశం కల్పించాలని సర్పంచ్ గా గెలిపించాలని ప్రజలను కోరారు.



# సూర్యాపేట జిల్లా రాజకీయంగా అత్యంత అవేర్నెస్ కలిగిన జిల్లా సమస్యాత్మక గ్రామాలైన కల్మల్ చెరువు, గానుగబండ,పొనుగోడు, వెలిదండ లో భారీ బందోబస్తు

### ఓటర్ల పట్ల మిస్ బిహేవ్ చేయెుద్దు

### సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

**గరిడేపల్లి,డిసెంబర్ 16(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా రాజకీయంగా అత్యంత అవేర్నెస్ కలిగిన జిల్లా అని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు.

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది కి విధుల నిర్వహణపై సలహాలు సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ అయిపోయేంత వరకు సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని,ఎవరినైనా పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరం అవతల ఉంచి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేటట్లు చూడాలన్నారు.ఓటర్ల పట్ల మిస్ బిహేవ్ చేయెుద్దని పోలీసులకు తెలిపారు.గరిడేపల్లి మండలంలో మొత్తం10 రూట్లు, 26 గ్రామాల్లో 49 పోలింగ్ కేంద్రాలలో ఎలక్షన్ లు నిర్వహిస్తున్నారనీ, ఇందుకోసం కోదాడ డీఎస్పీ బి.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 5 గురు సిఐ లు,9మంది ఎస్ఐ లు , ఏఎస్ఐ,హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు,హొూమ్ గార్డ్ ఆఫీసర్స్ తో కలిపి మొత్తం 170



మందితో బారి బందోబస్త్ ఏర్పాటు చేశామన్నారు.మండలంలో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ఎవరు కూడా ఒకేచోట గుమికూడవద్దని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగటానికి సహకారించాలని మండల ప్రజలను కోరారు. సమస్యాత్మకమైన గ్రామాలైన పోనుగోడు,వెలిదండ,గడ్డిపల్లి, కుతుబ్షాపురం,గానుగబండ, గారకుంట తండా,కల్మలచెరువు, శీత్ల తండా,సొమ్లు తండా,లుంబ తండా,రాయనిగూడెం ,రంగాపురం,కీతవరిగూడెం గ్రామాలను గుర్తించి బారి బందోబస్త్ ఏర్పాటు చేశాన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, హుజూర్ నగర్ సిఐ జి.చరమంద రాజు,మునగాల సీఐ రామకృష్ణ రెడ్డి,గరిడేపల్లి ఎస్ఐ నరేష్,పోలీస్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి - ఎస్పీ నరసింహ

**చింతలపాలెం, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి):**



ప్రజలు వర్గ విభేదాలు, గొడవలకు దూరంగా ఉండి ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని జిల్లా ఎస్పీ నర్సింహా కోరారు. చింతలపాలెం మండలంలోని కిష్టాపురం, పీక్లా నాయక్ తండ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు, ఆంక్షలను కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు. లెక్కింపు సమయంలో తప్పుడు సమాచారం వెళ్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, లెక్కింపు ప్రారంభానికి ముందే అభ్యర్థులను నిర్ణీత స్థలాల్లో కూర్చోబెట్టుకోవాలని సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో కలిసి గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలంటే ప్రజలు సహకరించాలని, వర్గ వివాదాలకు పాల్పడవద్దని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు పండుగలా నిర్వహించుకోవాలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ఎస్సై సందీప్ రెడ్డి, ఎస్సై ఏడుకొండలు, అర్మ్డ్ ఎస్ఐ లు అశోక్, సాయిరాం, సిబ్బంది ఉన్నారు., సిబ్బంది పాల్గొన్నారు.

# 17 న ఏఐసీసీ పిలుపు మేరకు నల్లగొండలో కాంగ్రెస్ నిరసన

### కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత

**నల్లగొండ, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి )**

జాతీయ ఉపాధిహామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్)లో మహాత్మా గాంధీ పేరును కేంద్ర ప్రభుత్వం తొలగింపునకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు బుధవారం నల్లగొండలోని క్లాక్ టవర్ సెంటర్‌లో ఉదయం 10 గంటల 30 నిమిషాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా నలుమూల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మహాత్మా గాంధీ చిత్రపటాలతో నిరసన వ్యక్తం చేయనున్నట్లు వెల్లడించారు. ఉపాధి హామీ పథకాన్ని నీరు గార్చేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని డీసీసీ ఆక్షేపించారు.



# యాదగిరిగుట్ట భక్తులకు ఉచిత వైద్య శిబిరం.

**యాదగిరిగుట్ట డిసెంబర్16 (ప్రజా జ్యోతి):**

స్వాతి నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం, యాదగిరిగుట్ట ప్రాంగణంలో హైదరాబాద్ కు చెందిన సుప్రజ హాస్పిటల్ సహకారంతో విస్తృత స్థాయిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయ్యింది.ఈ వైద్య శిబిరంలో ఆలయాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులు, స్థానిక ప్రజలు, దేవస్థానం








ఉద్యోగులు, భద్రతా సిబ్బంది కి సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపోటు, షుగర్ పరీక్షలు, వైద్య సలహాలు తదితర సేవలను సుప్రజ హాస్పిటల్‌కు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు మరియు వైద్య సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సేవలను పెద్ద సంఖ్యలో భక్తులు మరియు ప్రజలు వినియోగించుకున్నారు.భక్తుల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణ రక్షణకు ఎంతో కీలకమైన సీపీఆర్ పై దేవస్థానం పోలీస్ సిబ్బంది, భద్రతా సిబ్బంది, ఆలయ సిబ్బందికి ప్రాయోగిక శిక్షణను కూడా ఈ సందర్భంగా అందించడమైనది. ఈ శిక్షణ ద్వారా ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా తక్షణమే స్పందించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు.భక్తులకు మరింత మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో, ఈ నెలలో జరగనున్న వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా ఇదే విధంగా విస్తృత వైద్య శిబిరం నిర్వహించబడును అని ఆలయ అధికారులు పేర్కొన్నారు. ఆ రోజున నిర్వహించబడే వైద్య శిబిరాన్ని భక్తులు, స్థానిక ప్రజలు మరియు ఇతరులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడమైనది. ముఖ్యంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా భారీగా వచ్చే భక్తులకు ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నద%శీ%న్నారు



# అంధకారంలో ముక్తాపూర్



భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 16 (ప్రజాజ్యోతి)

భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామం అంధకారంలో కొట్టుమిట్టాడుతోంది. గ్రామంలో సరిపడా వీధి దీపాలు లేకపోవడంతో చీకటి పడితే ప్రజలు ఇంటి బయటకు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో మోటర్ బాట నుంచి గ్రామానికి రావాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అలాగే చెరువు కట్టపై ప్రయాణం చేయడం, చెన్నకేశవ దేవస్థానం, అబ్దుల్‌నగర్ ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. వీధి దీపాల లేమి కారణంగా మహిళలు, వృద్ధులు, పిల్లల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరైన వెలుగులేమి వల్ల ప్రమాదాలు, అసాంఘిక ఘటనలు జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారుల వద్ద, అన్ని కూడళ్లలో అలాగే రోడ్డుకు ఇరువైపులా వెంటనే విద్యుత్ వీధిదీపాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# హైదరాబాద్ లో దారుణం.. బిడ్డను బిల్డింగ్ పైనుంచి తోసేసిన తల్లి

**తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చేరిన ఏడేళ్ల చిన్నారి**

**చికిత్స పొందుతూ మరణించినట్లు ప్రకటించిన వైద్యులు**

**తల్లికి మతిస్థిమితం సరిగా లేదంటున్న కుటుంబ సభ్యులు**

హైదరాబాద్ లోని వసంతపురి కాలనీలో సోమవారం సాయంత్రం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఏడేళ్ల కుమార్తెను కన్నతల్లే బిల్డింగ్ పైనుంచి తోసేసింది. తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చేరిన చిన్నారి.. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మరణించింది. మల్కాజిగిరి పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. వసంతపురి కాలనీలో మృతురాలి కుటుంబం 20 ఏళ్లుగా నివాసం ఉంటోంది. చిన్నారి తండ్రి ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా.. తల్లి మానసిక సమస్యలతో బాధ పడుతోంది. ఈ క్రమంలోనే సోమవారం సాయంత్రం తల్లి తన కుమార్తెను మూడంతస్తుల బిల్డింగ్ పైనుంచి కిందకు తోసేసింది. కింద మెట్లపై పడిన బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు హుటాహుటిన గాంధీ ఆసుపత్రికి తరలించి పోలీసులకు సమాచారం అందించారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో భద్రతా ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**ప్రశాంత వాతావరణం లో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేలా భద్రత కల్పించాలి**

**డీఐజి ఎల్.ఎస్. చౌహాన్**



నల్లగొండ , డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి)

గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రజలు ప్రశాంత వాతావరణం లో ఓటు హక్కు వినియోగించుకునేలా పటిష్ట భద్రత కల్పించాలని జోన్-6 డీఐజి ఎల్.ఎస్. చౌహాన్ అన్నారు. మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు దేవరకొండలో జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవార్ తో కలిసి ఎన్నికల భద్రతా ఏర్పాట్ల పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అధికారులు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో తీసుకుంటున్న చర్యలు, తీసుకోవాల్సిన బాధ్యతలపై అవగాహన కల్పించారు. జిల్లాలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు అదనపు పోలీస్ బందోబస్తు, నిరంతర గస్తీ, పర్యవేక్షణ, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని డీఐజి ఆదేశించారు. అలాగే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా ప్రజలతో సమన్వయం పెంచుతూ ఓటర్లకు పూర్తి భద్రతా భరోసా కల్పించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రజలు భయాందోళనలు లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.



# కాంగ్రెస్ టికెట్ ఇవ్వకపోవడమే వరంగా మారింది..!

**-సంబరాల్లో ఎర్రబెల్లి సర్పంచ్ కుటుంబ సభ్యులు**



నిడమనూరు, డిసెంబర్ 16(ప్రజాజ్యోతి): నిడమనూరు మండలం ఎర్రబెల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో ఐతగోని మధు గౌడ్ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా ఘన విజయం సాధించారు. కేవలం 26 ఏళ్ల వయసులోనే కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగి 439 ఓట్ల మెజార్టీతో గెలుపొందుతూ యువ నాయకుడిగా తన సత్తాను చాటుకున్నారు. కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ గ్రామాభివృద్ధి, ప్రజాసేవ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న మధు గౌడ్ కు ఈ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ టికెట్ నిరాకరించారు. దీంతో ప్రజల కోరిక మేరకు రెబల్ అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్న ఆయన ఇంటింటి ప్రచారం చేస్తూ గ్రామస్థులు సమస్యలను నేరుగా తెలుసుకున్నారు.

యువత మహిళలు, పెద్ద సంఖ్యలో మధు గౌడ్ కు మద్దతుగా

నిలిచారు. పారదర్శక పాలన, గ్రామ అభివృద్ధి, తన ప్రధాన అజెండాగా ముందుకు వెళ్లిన ఆయనకు ప్రజలు ఘన విజయాన్ని అందించారు. ఈ ఎన్నికల్లో ఎర్రబెల్లి గ్రామ ఉపసర్పంచిగా కందుకూరి నవీన్ ఎన్నికయ్యారు. నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ లు విజయంతో గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. యువ నాయకుడి విజయం రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. యువ సర్పంచ్ గా ఐతగోని మధు గౌడ్ గెలవడంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు. అదేవిధంగా కుటుంబ సభ్యులు సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఐతగోని మధు గౌడ్ గెలవడంతో కుటుంబ సభ్యులు అందరూ కలిసి కేక్ కట్ చేసి సర్పంచ్ మధు గౌడ్ అని సంబోధిస్తూ..హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.. భాస్కర్ గౌడ్, సుధాకర్ గౌడ్, సోదరులు, బంధువులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

